# భం గురువాణి

మార్చి 06, 2025 సంచిక : 242


## జీవుడు - దేవుడు

జీవుడు-దేవుడు. వీళ్ల మధ్యగల సంబంధ మెటువంటిది? అయస్కాంతం మరియు ఇనుప ముక్కలకు వున్నటువంటి సంబంధమే. ఇనుప ముక్కలు దగ్గరికి వస్తే అయస్కాంతము వాటిని ఆకర్షిస్తుంది. పట్టుకొని లాగేస్తుంది. మరి దేవుడు ఈ జీవున్ని ఎందుకు ఆకర్షించడం లేదు? మనమంతా జీవులం కదా! ఆ పరమాత్ముడెందుకు ఆకర్షించడం లేదంటే ఆ లోపం అయస్కాంతంలో లేదండీ! ఆ లోపం మనలోనే వుంది. ఆ ఇనుప ముక్కలకు మట్టి కప్పి వుంటే ఎంత శక్తివంతమైన (Powerful) అయస్కాంతమైనా వాటిని ఆకర్షించదు. అట్లే మాయ, అజ్ఞానం అనే మట్టిచేత కప్పబడి యుంది మానవుని యొక్క మనస్సు. అందువలన ఆత్మజ్ఞానం చేత, సద్గురువుల యొక్క సహవాసం చేత, వాళ్ళ యొక్క మాటల చేత, వారి యొక్క ఆశీర్వాదము చేత అజ్ఞానమనే మట్టిని తొలగించుకుంటే తక్షణమే ఆ దేవుడు, ఆదైవం అయస్కాంతం లాగా పట్టి లాగేస్తుంది. భగవత్ కృపకు పాత్రుడౌతాడు మానవుడు.



శ్రీశ్రీ సద్గురు బాబా అన్వరానంద వారివేదాంతోపన్యాసము నుండి గ్రహింపబడినది.